


## శ్రీ చైతన్య పాఠశాలలో వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన, చిన్నారుల చే ప్రదర్శన..



**ఎలమంచిలి,జనవరి 31, ప్రభాతవార్త:** పట్టణములోని శ్రీ చైతన్య ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శనివారం వ్యవసాయంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయంలో వివిధ దశలను ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ రకాల రైతుల వేషధారణతో వ్యవసాయం చేసే విధానాన్ని వ్యవసాయ పనిముట్లను, వ్యవసాయ ఉత్పత్తులను ప్రదర్శించారు. రైతు బజార్ స్టాల్స్ ను చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పిల్లల్లో వ్యవసాయంపై అవగాహనతో పాటుగా వ్యవసాయదారులను గౌరవించడం నేర్పించాలని, వ్యవసాయమే దేశానికి వెన్నుముకని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులన, ఉపాధ్యాయ సిబ్బందిని పాఠశాల ఏ జి ఎం ఎంవి సురేష్, ఇంచార్జ్ రమణ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ దత్తు, ఏవో ప్రకాష్, ఇంచార్జ్ లోవ, శ్రీను,భవాని, శ్రీలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## సిబిసిఎన్‌సీ కార్యదర్శిగా శామ్యూల్..



**ఎలమంచిలి జనవరి 31, ప్రభాతవార్త** పట్టణంలోని ఆంధ్ర సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలు గత మూడు రోజులుగా జరుగుతున్న ఉత్తర కారుల బాప్టిస్ట్ సంఘం 78వ సంవత్సరిక మహాసభలు శనివారంతో ఘనంగా ముగిశాయి. ఆంధ్ర సెంటినరీ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు కృపావరం అధ్యక్షతన జరిగిన ఈ మహాసభల్లో సి బి సి ఎన్ సి కార్యదర్శిగా కడారి శ్రావణ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రతినిధులు తెలియజేశారు. ఈ మహాసభల్లో కృష్ణాజిల్లా అవనిగడ్డ నుండి శ్రీకాకుళం సోంపేట వరకు విస్తరించి ఉన్న సి బి సీ ఎన్ సి బాప్టిస్ట్ చర్చలో నుండి సుమారు 500 మంది ప్రతినిధులు ఈ మహాసభల్లో పాల్గొన్నారు. కెన్ ఎడియన్ బాప్టిస్ట్ చర్చ్ ఆఫ్ నార్త్ సర్కార్ అధ్యక్షులుగా డీకల సుజాతమని(ఉయ్యూరు), కోశాధికారిగా వల్లూరి రవీంద్రబాబు (అవనిగడ్డ) బోట్ ఆఫ్ క్రిస్టియన్ ట్రైనింగ్ చైర్మన్ గా కే టి సి విద్యా సంస్థల అధినేత సురేష్ కిరణ్ కుమార్ (కాకినాడ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆంధ్ర సెంటినరీ బాప్టిస్ట్ చర్చి కార్యదర్శి చిన్ని కుమార్, కోశాధికారి మురళి రాజు, కస్టోడియన్ మోజస్, ఉపాధ్యక్షులు జి డి రాజశేఖర్, స్త్రీల ప్రతినిధి శ్యామల, సుధారాణి, రాజ్ కుమారి, యూత్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, సునీల్,రాజేష్, సభ్యులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్న కరణం రవికుమార్



**ఎలమంచిలి, జనవరి 31, ప్రభాతవార్త:** మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రవరం గ్రామంలో 11 వా వార్డులో ఎన్టీ ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్ పాల్గొని పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా కరణం రవికుమార్ మాట్లాడుతూ ఒకటో తారీకు ఆది వారం రావడంతో 31 వ తారీకు ముందు రోజే పెన్షన్లను పంపిణీ చేశారని ఈ ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కి దక్కుతుందన్నారు.కార్యక్రమంలో సచివాలయసిబ్బంది పాల్గొన్నారు.

## ఏ.ఆర్ హెచ్.సీ వెంకటనారాయణకు ఘనంగా వీడ్కోలు



**అనకాపల్లి రూరల్, జనవరి 31,ప్రభాతవార్త** పోలీసు శాఖలో సుమారు మూడున్నర దశాబ్దాల పాటు నిష్కళంకమైన సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఏ.ఆర్ హెచ్.సీ ఎన్.వెంకటనారాయణకి అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఘనంగా వీడ్కోలు పలికింది. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహనరావు ముఖ్య అతిథులుగా పాల్గొని వెంకట నారాయణ దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ మాట్లాడుతూ 1990లో విధుల్లో చేరిన వెంకటనారాయణ పోలీసు శాఖలో 36 ఏళ్ల పాటు విజయవంతంగా సేవలు అందించడం అభినందనీయం అన్నారు. అదనపు ఎస్పీ ఎల్.మోహన్‌రావు వెంకటనారాయణ చాలా చురుకైన నిబద్ధత గల వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ. సిహెచ్.తిలక్ బాబు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బి.రామకృష్ణరావు, వెల్ఫేర్ ఆర్.ఐ. ఏఆర్ఎస్ఐ ఆదినారాయణ, మినిస్టీరియల్ సిబ్బంది దేవరాజు, అప్పలరాజు ఇతర అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకటనారాయణతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నానాజీ, వెంకటస్వామి




**ఎలమంచిలి, జనవరి 31, ప్రభాతవార్త** మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరాపల్లి, పెద్దపల్లి గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు గొర్లె నానాజీ, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు దంట్ల వెంకటస్వామి పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తేదీన పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఈసారి ఒకటో తారీకు ఆదివారం రావడంతో ఒకరోజు ముందుగా అనగా శనివారం పెన్షన్లను పంపిణీ చేశారని అన్నారు. 20,21 వార్డులలో పెన్షన్లను దంట్ల వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు, బిజెపి పట్టణ పార్టీ అధ్యక్షులు బోద్ధపు శివ,20, 21, టిడిపి అధ్యక్షులు బోద్ధపు నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, 20వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు బోద్ధపు గణేష్, సూరిబాబు, ఐటిడిపి బోద్ధపు అశోక్ కుమార్ , దంట్ల విజయ్ కుమార్ సచివాలయ సిబ్బంది పెద్దపల్లి, కొక్కిరాపల్లి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా



**అనకాపల్లి జనవరి 31: (ప్రభాతవార్త)** బడుగు బలహీన వర్గాలకు ఎన్టీఆర్ భరోసా ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తుంది అని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శనివారం 81 వ వార్డు కోట వీధిలో బోగలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో బుద్ధ నాగ జగదీష్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 63,77,964 లక్షల మందికి 2717 కోట్లు నిధులు విడుదల చేసి ఫిబ్రవరి ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే జనవరి 31వ తేదీన అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దాడి రామారావు నాయుడు, కైచెర్ల చిన్న, కె.వి అప్పారావు, కాండ్రేగుల జగదీష్, బొడ్డేడ బాలాజీ, వీఆర్వో బొడ్డేడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

**చోడవరం, జనవరి 31, ప్రభాతవార్త** చోడవరంలో గల అతి పురాతన శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ కేశవ స్వామివారి 753వ వార్షిక కళ్యాణ్ ఉత్సవంలో భాగంగా శనివారం ఆలయ ప్రధానార్చకుడు సీతారామాచార్యులు ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది మహిళలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఫిబ్రవరి 4వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు.

# పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటన

- సోముదేవుపల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీ
- వరహానది రక్షణ గోడ నిర్మాణానికి రూ.10 కోట్ల నిధులను మంజూరు చేయించిన మంత్రి



**యస్ రాయవరం, జనవరి 31, ప్రభాతవార్త** యస్.రాయవరం మండలం సోముదేవపల్లి గ్రామంలో హోం మంత్రి అనిత పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రికి, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా సోముదేవుపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి పింఛన్లను స్వయంగా పంపిణీ చేసిన మంత్రి అనిత, లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు.సోముదేవుపల్లి గ్రామం వద్ద వరహానది రక్షణ గోడ నిర్మాణానికి సుమారు రూ.10 కోట్ల నిధులను మంజూరు చేయించిన మంత్రి అనితకు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వరదల సమయంలో గ్రామం ఎదుర్కొంటున్న సమస్యలకు ఇది శాశ్వత పరిష్కారం కానుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే, త్వరలోనే సోముదేవుపల్లి గ్రామంలో నూకాలమ్మతల్లి ఆలయాన్ని నిర్మిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం వరహానది పరివాహక ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి, రక్షణ గోడ నిర్మించబోయే ప్రాంతాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అన్నారు. వరహానది రక్షణ గోడ నిర్మాణానికి రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ రక్షణ గోడతో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. రక్షణ గోడ మంజూరుతోనే మీ గ్రామానికి వస్తానని మాట ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారమే ఆర్డర్‌తోనే సోముదేవుపల్లి వచ్చానని చెప్పారు. త్వరలోనే రక్షణ గోడ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ పనులకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్యను కూడా పరిష్కరించామని, సమస్య నా దృష్టికి వస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. గ్రామస్థాయి నాయకులు ప్రజలతో గ్రామస్థాయి నాయకులు ప్రజలతో మమేకమై పనిచేయాలని మంత్రి అనిత అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ రాయవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అబద్ధం. కొప్పిశెట్టి వెంకటేష్. మాజీ ఎంపీపీ వినోద్ రాజు మాజీ సర్పంచ్ వెంకటరాజు. గుర్రం రామకృష్ణ. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీ పరమేశ్వరుల రథోత్సవం ప్రారంభం

- స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ

**అనకాపల్లి, జనవరి 31, (ప్రభాతవార్త)**




ఉత్తరాంధ్ర ప్రసిద్ధి చెందిన 140 సంవత్సరాల చరిత్ర కలిగిన అనకాపల్లి గవరపాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం అత్యంత ఘనంగా జరిగింది. తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూకంబిక దేవస్థానం తరుపున జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ స్వామివారికి పట్టు వస్త్రాలు సారే సమర్పించారు. అనంతరం స్వామివారి రథోత్సవాన్ని ప్రారంభించారు. విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవిందు సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, టిడిపి రాష్ట్ర కార్యవర్యాహన కార్యదర్శి దాడి రత్నాకర్, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీశ్వ రరావు, డి.ఎస్.పి శ్రావణి,మాజీ ఎంపీ బీసెట్టి వెంకట సత్యవతి విష్ణుమూర్తి, వైసీపీ నాయకులు. మలసాల భరత్ కుమార్, బోడ్డేడ ప్రసాద్, మందపాటి జానకిరామరాజు గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. వీరిని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష అప్పారావు నాయుడు ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే కళాకారుల ప్రదర్శించిన నేలవేషాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొణతాల శ్రీనువాసరావు, కోశాధికారి కొణతాల నూకమహలక్ష్మినాయ్డు, కొణతాల మురళీకృష్ణ, పివి రమణ, దాడి కృష్ణ, కొణతాల కృష్ణంరాజు, కొణతాల వెంకట వరప్రసాద్, ఆలయప్రతినిధులు పెంటకోట వెంకట సత్యనారాయణ, మద్దాల శంకర్రావు, సూరిశెట్టి నర్సింగరావు పైసా, కోరుబిల్లి సత్యనారాయణ,పెంటకోట సన్యాశినాయ్డు. మద్దాల ఓంశివ, పొలిమేర అచ్చియ్యనాయ్డు, మద్దాల చిరంజీవి,పొలిమేర రవి,ఎమ్.ఎల్వీ ప్రసాద్, పెంటకోట తౌడుబాబు,గండేపల్లి మురళి, కాండ్రేగుల విశ్వేశ్వరరావు,ఆడారి శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పింఛను అందజేస్తాం: ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి జనవరి 31: (ప్రభాతవార్త)**



అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తా మని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛను ఒకరోజు ముందుగా శనివారం లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు.80 వార్డు సచివా లయం పరిధిలో పింఛను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ వికలాంగ ఫంక్షన్ తీసుకున్న లబ్ధిదారుడు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెన్షన్ పెంపు కోసం నిరీక్షణతో గత ప్రభుత్వం లో మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం వచ్చి మాకు పింఛను పెంచడం పై ఎంతో ఆనందకరంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ వారిరువురికి రుణపడి ఉన్నామని, మళ్లీ ఈ కూటమి ప్రభుత్వం రావాలని రామకృష్ణ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన డి.ఏ.ఎఫ్ బృందం

**ఎస్ రాయవరం జనవరి 31 ప్రభాతవార్త**



మండలంలో దార్లపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు ధర్మవరం అగ్రహారం, ఉన్నతపాఠశాలలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆదేశాల మేరకు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ బృందం ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా అకడమిక్ ఫోరం సభ్యులు, రుత్తల నాగన్నదొర ఆధ్వర్యంలో టీం సభ్యులు పరిశీలించారు పాఠశాలలో ముఖ్యంగా పదవ తరగతి వందరోజుల కార్యాచరణ ప్రణాళిక ఎలా అమలు జరుగుతుందో వారు పరిశీలించారు. రైజింగ్ స్టార్స్ షైనింగ్ స్టార్స్ ల ప్రగతిని పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు అందించారు. వ్రాత అంశాలను పరిశీలించారు.పదవతరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులకు మెలకువలను తెలియజేశారు. విద్యార్థుల మూల్యాంకన సమాధాన పత్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజన పథకం అమలు జరుగుతున్న తీరు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ మేతు షెలా, ప్రశాంతి, జిల్లా అకడమిక్ ఫోరం సభ్యులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు,కోడి నానాజీ, రాజేష్, అబ్దుల్ ఖాదర్,మృత్యుంజయరావు,వై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా అమలు చేయాలి

**ఎస్ రాయవరం జనవరి 31 ప్రభాతవార్త**



పేద ప్రజల ఉపాధి కోసం 2005లో రూపొందించిన మహా త్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో అడ్డురోడ్డు రెవిన్యూ డివిజన్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పన కోసం రూపొందించిన ఈ చట్టం ద్వారా పనులు లేని సమయంలో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అటువంటి చట్టాన్ని రద్దుచేసి విబిజిరామ్ జీ అనే కొత్త చట్టాన్ని కేంద్ర ప్రభుత్వము తీసుకురావడం జరిగిందన్నారు. అనంతరము ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ నానాజీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెలుగుల అర్జున్ రావు, బి .సుబ్బలక్ష్మి, పరమేశ్వరి, శివలంక కొండలరావు ,శివప్రకాష్, బాబ్జి ,జిల్లా కార్యదర్శి ఫణింద్ర తదితరులు పాల్గొన్నారు.

## జైలును పరిశీలించిన న్యాయమూర్తి



**అనకాపల్లి జనవరి 31 :(ప్రభాతవార్త)** అనకాపల్లి సబ్ జైలును సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వరరావు శనివారం పరిశీలించారు. మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో జైలు ను పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. నిందితుల తో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సహాయం కోరితే అందిస్తామ న్నారు. మెనూ, జైలు పరిసరాలను పరిశీలించారు. జైలు సూపరిండెంట్ కిరణ్ కుమార్, ఎం ఎల్ సి ప్రతినిధి సంధ్య తదితరులు పాల్గొన్నారు

## లడ్డు ప్రసాదంపై అసత్య ప్రచారాన్ని తిప్పుకొట్టిన మాజీ మంత్రి

**చోడవరం, జనవరి 31, ప్రభాతవార్త**



పవిత్రమైన తిరుపతి లడ్డుపై కూటమి ప్రభుత్వం చేస్తున్న అసత్య ప్రచారాన్ని మాజీ మంత్రి చోడవరం వైసీపీ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ తిప్పి కొట్టారు. శనివారం చోడవరంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారిని చోడవరం వెంకటేశ్వర స్వామి వారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కూటమి నాయకులకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరినట్టు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారు లడ్డులో జంతువు పదార్థాలు ఉన్నాయని అసత్య ప్రచారాన్ని కావాలని చేస్తూ ప్రజలను మభ్య పెడుతున్నారని మండిపడ్డారు. హైకోర్టు శ్రీవారు లడ్డులో ఎటువంటి జంతువు పదార్థాలు లేవని ధృవీకరించడంతో అసత్య మానుకోవాలని హితవు పలికారు. తిరుమల దేవదేవునితో ఆటలాడితే సహించబోయేది లేదని ఆ దేవదేవుడు తప్పక కూటమి ప్రభుత్వం నాయకులను శిక్షిస్తాడని హెచ్చరించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి సనాతన ధర్మం గురించి మాట్లాడటం కాదనీ, సన్మార్గంలో ఉండాలని సద్భావనతో పనిచేయాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసు లమ్మ, బుచ్చిపెట్టు జడ్పిటిసి దొండ రాంబాబు, వైఎస్ఆర్సిపి మండల నాయకులు చోడవరం పట్టణ నాయకులు ఎంపీపీ గాడి కాసులమ్మ, దేవరపల్లి సత్య, దొడ్డి వెంకటరమణ (డివిఆర్), పి వెంకటేష్, ఒరుగంటి నెహ్రూ, కామిరెడ్డి అన్నపూర్ణ, బొగ్గు శ్యామల, కందర్ప శంకర్, తదితరులు పాల్గొన్నారు

## పెన్షన్లు సద్వినియోగపరచుకోండి: ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్‌రాజు

**చోడవరం, జనవరి 31, ప్రభాతవార్త**



అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద అందిస్తున్న పెన్షన్లు సద్వినియో గపరచుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజు తెలిపారు శనివారం చోడవరం నియోజకవర్గంలో గల వివిధ మండలాలలో ఆయన పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు అలాగే పెన్షన్ అందు కున్న భర్త చనిపోయినట్లయితే మరుసటి నెల భార్య పేరుపై పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు అలాగే చోడవరం పట్టణంలో ద్వారకా నగర్ లో సీనియర్ వార్డు మెంబర్ టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెన్షన్ల, కొత్తగా వచ్చిన స్పోజ్ పెన్షన్లు పంపిణీ చేశారు బానయ్య కోనేరు, ప్రేమ సమాజం, గండి కాలనీ, కోటవీధి, వెలమ వీధి, తామర చెరువు వీధి నెల కూటమి నాయకులు పెన్షన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, గోకివాడ కోటేశ్వరరావు, తమరాన దాసు, బాలి బోయిన దేవుడు, పల్లా శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది క్రాంతి, ఏఎన్ఎం దేవి, చీపురుపల్లి సుదీప్తి, సి ఏ అచ్చి అమ్మ అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన డిగ్రీ కళాశాల పివో

**చోడవరం, జనవరి 31, ప్రభాతవార్త**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి రత్న భారతి,ఎన్ఎస్ఎస్ వాలంటరీ ఈ.సతీష్ ను తమిళనాడు సేలంలో జరిగే జాతీయ సమైక్యత శిబిరానికి రాష్ట్రం తరపున ఎంపిక చేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరమునకు ఆంధ్ర యూనివర్సిటీ ఆఫిలియేటెడ్ డిగ్రీ కళాశాల నుండి పదిమంది విద్యార్థులకు అవకాశం ఇస్తారని తెలిపారు. ఈ శిబిరానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఇ సతీష్ కు శిబిరానికి నాయకత్వం వహించడానికి కళాశాల అధ్యాపకురాలు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి రత్న భారతికి, ఈ అవకాశం కల్పించిన ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సింహాచలంకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిబిరం తమిళనాడు, సేలం నందు వివేకానంద డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 5వ తారీఖు నుండి ఫిబ్రవరి 11 వ తారీకు వరకు పలు సాంస్కృతిక, సామాజిక అంశాలలో అవగాహనను కలుగజేస్తారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ సత్యవతి, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డి.మాల్యాద్రి,బి.పిచ్చమ్మ,కళాశాల అధ్యాపకులు సమన్వయకర్త డాక్టర్ నారాయణ మూర్తి, వి.అప్పలనాయుడు,డాక్టర్ లక్ష్మీ మంగమ్మ, డాక్టర్ సూర్యవతి ,డాక్టర్ సంధ్యశ్రీ పాల్గొన్నారు.

## 26వ వార్డులో పింఛన్ల పంపిణీ

**నర్సీపట్నం,జనవరి 31,ప్రభాతవార్త**



అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని నర్సీపట్నం 26వ వార్డు కౌన్సిలర్, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న సతీమణి చింతకాయల పద్మావతి స్పష్టం చేశారు. శనివారం వార్డు పరిధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. తెల్లవారు జామున 6 గంటలకే వార్డులో పర్యటించిన ఆమె ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్ళి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్ నగదును అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పద్మావతి మాట్లాడుతూ.. స్పీకర్ అయ్యన్నపాత్రుడు సహకారంతో నర్సీపట్నం పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. వార్డులో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.18లక్షలతో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



**నర్సీపట్నం,జనవరి 31,ప్రభాతవార్త** మాట ఇవ్వడం ఎవరైనా చేస్తారు.. కానీ ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేసే ఏకైక నాయకుడు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అని కౌన్సిలర్ చింతకాయల పద్మావతి కొనియాడారు. శనివారం 24వ వార్డు పరిధిలోని శివపురంలో రూ. 18లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన డ్రైనేజీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయని, నేడు ఆ పనులన్నింటికీ మోక్షం లభిస్తోందని తెలిపారు. కేవలం మున్సిపాలిటీ అభివఅద్ధి కోసమే రూ. 24కోట్లు ఖర్చు చేస్తున్నామని ఆమె వివరించారు . పనిచేసే నాయకుడిని ప్రజలు ఆదరిస్తే గ్రామాలు, వార్డులు ఎంత వేగంగా బాగుపడతాయో చెప్పడా నికి జరుగుతున్న ఈ అభివృద్ధి పనులే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తేవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు, కౌన్సిలర్ రావాడ లక్ష్మి,వార్డు పార్టీ ప్రెసిడెంట్ లెక్కల నూకరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు: ఎస్పీ

**అనకాపల్లి, జనవరి 31: అనకాపల్లి** గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఏకరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. శనివారం ఆయన అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి, ఎస్.బి డీఎస్పీ జీ.ఆర్.ఆర్.మోహన్ ఇతర అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

## పింఛన్లతో భరోసా పొందండి : ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



కవిటి, జనవరి 31 (ప్రభాతవార్త)
పింఛన్లతో భరోసా పొంది మీ కుటుంబాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించుకోవాలంటూ ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. శనివారం మండలం రామయ్యపుట్టుగ గ్రామంలో గల ఎమ్మెల్యే అశోక్ క్యాంప్ కార్యాలయంలో కొత్తగా మంజూరైన పౌజ్ పింఛన్లను అందించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అశోక్ మాట్లాడుతూ పింఛన్లు పొందుతున్న వారు ముఖ్యంగా భర్త చనిపోయిన తక్షణ నెల నుండి భార్యకు పింఛను ఇచ్చే ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంటూ కొనియాడారు. మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, ఏవో శ్రీనివాస్ రెడ్డి, పురుషోత్తంలతోపాటు పలువురు అధికారులు కార్యదర్శులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్‌వెల్ కార్యక్రమం



కంచిలి, జనవరి 31 ప్రభాతవార్త:
ప్రభుత్వ జూనియర్ కళాశాల కంచిలిలో రెండవ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు పలికే ఫేర్‌వెల్ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ వి.జగదీష్ కుమార్ మాట్లాడుతూ సెకండియర్ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ రాబోవు పరీక్షల్లో మంచి ఫలితాలను సాధించాలని, కళాశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే.సింహాచలం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి, వారి గ్రామానికి మరియు వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశీర్వదించారు. సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ పట్నాయక్, వాసుదేవరావు, దాసు, వేణుగోపాల్, కోదండరావు, భువన్ కుమార్, పంకజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి సంకేతం పింఛన్లు పంపిణీ

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, జనవరి 31 (ప్రభాతవార్త):
మండలంలో గంగరాం, లఖందిడ్డి పంచాయతీలలోని గ్రామాల్లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. లఖందిడ్డి గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీ పేద ప్రజలకు పండుగలా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పెరిగిన పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తూ, ప్రభుత్వం మాట ఇచ్చినట్లుగానే సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులు పెరిగిన పెన్షన్లతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని, సూపర్6 హామీలన్నింటినీ 20 నెలల వ్యవధిలోనే నెరవేర్చామని పేర్కొన్నారు. అర్హులైన వారికి నూతన పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు.

### అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన మంత్రి అచ్చెన్నాయుడు:

కోటబొమ్మాళిలోని అన్నా క్యాంటీన్‌ను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సందర్శించారు. క్యాంటీన్‌లో అందుతున్న భోజన నాణ్యత, నిర్వహణ తీరును పరిశీలించారు. భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. పేదలు, నిరుపేదలకు అన్నా క్యాంటీన్ ఎంతో ఉపయోగకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్‌డీవో కృష్ణమూర్తి, దేశం నేతలు కింజరాపు హరివరప్రసాద్, కర్రి అప్పారావు, వి.శివరాం, వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, తర్ర రామక్రిష్ణ, పూజారి శైలజ, ఎన్.శ్రీనివాస్, సాసుమంతు అనంద్, ఎంపీడీవో ఫణీంద్రకుమార్, తహసీల్దార్ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుంటే చర్యలు తప్పవు



వీరఘట్టం, జనవరి 31 ప్రభాతవార్త :
ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకుంటే చర్యలు తప్పని ఎస్ఐ షణ్ముఖరావు హెచ్చరించారు. శనివారం మండలంలో పలుచోట్ల వాహనాలను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హెల్మెట్ నిండు ప్రాణాలను రక్షిస్తుందని, కుటుంబాలు సురక్షితంగా ఉంటాయని ఆయన అన్నారు. అలాగే కారులో ప్రయాణించేటప్పుడు డ్రైవర్‌తో పాటు ప్రక్క సీట్లో కూర్చున్న వ్యక్తి కూడా సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా ఆటోలు అతి వేగంగా నడపకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించి నిర్లక్ష్యంగా ఆటో నడపకూడదని ఆయన అన్నారు. ఇటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు ఉన్నవి, లేనివి కూడా పరిశీలన చేసి వాటిపై కూడా ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.

## 2న వర్చువల్‌గా డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవం



సీతంపేట, జనవరి 31 ప్రభాతవార్త
సీతంపేట ఏరియా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రాన్ని ఫిబ్రవరి 2న రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ వర్చువల్‌గా డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాస రావు శనివారం తెలిపారు. గిరిజన ప్రాంతాలలో ఇటీవల కిడ్నీ సమస్యతో అనేక మంది గిరిజనులు బాధ పడుతున్నారు. వీరు డయాలసిస్ చేయించుకోవాలంటే పాలకొండ, శ్రీకాకుళం ఆసుపత్రికి వెళ్లి చేయించుకోవలసిన పరిస్థితి ఏర్పడేది. వీటిని దృష్టిలో పెట్టుకొని సీతంపేట ఏరియా ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం వలన భామిని, కొత్తూరు, సీతంపేట మండలాలకు చెందిన కిడ్నీ రోగులకు వైద్యం సులభతరం కానున్నది.

## పరపతి సంఘాలతో రైతులకు ఎంతో ప్రయోజనం : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, జనవరి 31 (ప్రభాతవార్త)
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో (పిఎసిఎస్) రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస మున్సిపాలిటీ రూ.75 లక్షల నిధులతో కృష్ణాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. రైతులకు సమాచారం చేరవేయటం, ఆర్థిక లబ్ధి, రుణాలు, రుణాల రెన్యువల్స్ సమకూరేలా చూడటం వంటి రైతు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కృష్ణాపురం సొసైటీలో 2200 మంది రైతులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. గత వైకాపా పాలనలో నియోజకవర్గంలో సొసైటీలో 12 కోట్ల రూపాయలు కుంభకోణం జరిగిందని వెల్లడించారు. ఈ కుంభకోణంపై విచారణకు ఆదేశించామని అన్నారు. బూర్జ పరపతి సంఘంలో రైతుల ఖాతా నుండి సిబ్బంది నిధులు మళ్లించారని, డిపాజిట్ సొమ్ము వృధా చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పి.విశ్వ ప్రసాద్, జిల్లా టిడిపి అధ్యక్షులు మొదలవలస రమేష్, బిజెపి నాయకులు పేడాడ సూరపనాయుడు, నూకరాజు, కృష్ణాపురం సహకార సంఘం అధ్యక్షులు శిమ్మ మాధవి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు, సనపల దిల్లేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, మార్కెట్ డైరెక్టర్ ఆనేపు రామకృష్ణ, జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి, కె.వి రాజ్యలక్ష్మి, తెలుగు యువత అధ్యక్షులు తమ్మినేని నాని, బాగాది శ్రీరామ్మూర్తి, చాపర విజయలక్ష్మి, బోయిన సునీత, అన్నెపు భాస్కరరావు, దవల అప్పలనాయుడు, టిడిపి నాయకులు, సొసైటీ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## దొంగిలించిన బంగారం రికవరీ



ఇచ్ఛాపురం, జనవరి 31 ప్రభాతవార్త:
ఏఎస్ పేటకి చెందిన కదంబాల భాగ్య లక్ష్మి మండపల్లి గ్రామంలో గల తన కూతురు ఇంటి వద్ద నుండి తనది. కూతురుకి చెందిన సుమారు 6.4 తులంల బంగారు ఆభరణాలు బాక్స్‌లో పెట్టి, దానిని హ్యాండ్ బాగ్‌లో వేసుకొని, ఇచ్ఛాపురం మార్కెట్ వచ్చి, కూరగాయలు కొన్న తరువాత బాగ్ చూసేసరికి, జిప్ తెరచి ఉండి, అందులో బాక్స్‌తో ఉన్న బంగారు వస్తువులు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన టౌన్ యస్.ఐ. ఎం.ముకుందరావు రైల్వే స్టేషన్ దగ్గరకు వెళ్లేసరికి ఒక ఆడ మనిషి అనుమానస్పదంగా కనిపించగా మహిళా సిబ్బందితో విచారించగా ఒడిశా నువాపల్లికి చెందిన పులి సుభాషిణి అనే ఆమె ఈ నెల 25న ఇచ్ఛాపురం మార్కెట్‌లో దొంగిలించిన బంగారు ఆభరణములు పట్టుకొని ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కి వచ్చి ట్రైన్ కోసం వేచి ఉండగా పట్టుబడినట్లు, ఆమె వద్ద నుండి 6.4 తులంల బంగారు ఆభరణాలు మధ్యవర్తుల సమక్షంలో స్వాధీన పరుచుకొని అరెస్టు చేసినట్లు సిఐ ఎం.చిన్నం నాయుడు చెప్పారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన క్రైమ్ కానిస్టేబుల్ భషీర్‌ను సీఐ అభినందించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు, మరొకరికి జరిమానా

వీరఘట్టం, జనవరి 31 ప్రభాతవార్త :
వీరఘట్టం పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి పట్టుబడ్డ ఒక వ్యక్తికి మూడు రోజులు పాటు జైలు శిక్ష విధించగా, మరొక వ్యక్తికి 2500 రూపాయలు జరిమానాను విధిస్తూ శనివారం పాలకొండ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సిహెచ్ హరిప్రియ తీర్పు చెప్పినట్లు స్థానిక ఎస్సై షణ్ముఖరావు విలేకరులు తెలిపారు. అదేవిధంగా బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి పట్టుబడ్డ మరో ఐదుగురు వ్యక్తులకు రూ2500 జరిమానా జడ్జి విధించినట్లు ఎస్సై తెలిపారు. అలాగే పేకాటరాయులకు ఆరుగురు వ్యక్తులకి 1800 రూపాయలు జరిమానాను విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ఎస్సై వివరించారు.

## కూటమి నాయకుల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ



కొత్తూరు, జనవరి 31 (ప్రభాతవార్త):
పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మండలం ఒండ్రుజోల గ్రామ సచివాలయ పరిధిలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ప్రముఖ సామాజికవేత్త, ఎంపీహెచ్ డెవలపర్స్ అధినేత బామిడి రాజు విజ్ఞప్తి మేరకు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా నీటి సంఘం అధ్యక్షుడు బామిడి సుందరరావు, జంక శంకర్‌రావు, టీడీపీ ప్రధాన కార్యదర్శి కొర్నాన అమ్మలనాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొర్నాన అమ్మలనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నామని తెలిపారు. 'ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా బలహీన వర్గాలకు, వృద్ధులకు ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తోందని. ప్రతి అర్హుడు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందేలా పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో లబ్దిదారులు పాల్గొన్నారు.

## వెచ్చా జయంతి మెమోరియల్ అంతరాష్ట్ర క్రికెట్ టోర్నీ ప్రారంభం



ఇచ్ఛాపురం, జనవరి 31 ప్రభాతవార్త:
స్థానిక సురంగి రాజా మైదానంలో ప్రముఖ బంగారం వ్యాపారవేత్త వెచ్చా కేశవరావు భార్య దివంగత వెచ్చా జయంతి మెమోరియల్ అంతరాష్ట్ర టీ20 క్రికెట్ టోర్నీని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏడాది క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అంతరాష్ట్ర క్రికెట్ టోర్నీలు నిర్వహిస్తున్న వెచ్చా కేశవరావును అభినందించారు. ఈ టోర్నీలో మొత్తం 10 టీంలు పాల్గొన్నాయి. నెల రోజులు పాటు ఈ మ్యాచ్‌లు జరగనున్నాయని వెచ్చా కేశవరావు తెలిపారు. మున్సిపల్ కమీషనర్ ఎన్.రమేష్, తహశీల్దార్ ఎన్.వెంకటరావు, టీవీ రమణ, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సాలిన ఢిల్లీ, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పత్రి తివిటయ్య ఎన్.కోటి, ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ అధ్యక్షులు బి.కృష్ణయ్య, సెక్రటరీ కాళ్ల దిలీప్, కౌన్సిలర్ లీలారాణి, డి.ఢిల్లీరావు, పీఏసీఎస్ అధ్యక్షులు పెదిని బాబ్జీ, జన్నెల సంతోష్ పాల్గొన్నారు.

## రహదారి కోసం స్వంత ఆస్తి అందించిన దంపతులు



సంతబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త
సంతబొమ్మాళి మండలం భావనపాడు పంచాయతీ కొత్తపేటలో రహదారి నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన కారాడ అప్పన్న చంద్రమ్మ దంపతులు ఆస్తిని విరాళంగా ఇచ్చారు. కొత్తపేటలో బత్సల వీధి రహదారి నిర్మాణానికి 9 అడుగులు వెడల్పు, 200 అడుగులు పొడవుతో సుమారు 10 లక్షలు విలువ చేసే ఆస్తిని రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు మాటకు కట్టుబడి ఇచ్చమని కారాడ అప్పన్న చంద్రమ్మ దంపతులు శనివారం తెలిపారు. రహదారి నిర్మాణం, ప్రజల సౌకర్యార్థం స్థలం విరాళంగా ఇవ్వడం అనేది గొప్ప సామాజిక కార్యక్రమం అని తెదేపా అధ్యక్షులు బై తులసీదాస్, సొసైటీ అధ్యక్షులు గోరకల ఆదినారాయణ, కూటమి నాయకులు కొనియాడారు. రహదారి నిర్మాణానికి స్థలం విరాళంగా ఇవ్వడం ఆనందదాయకమని, స్థల దాతలకు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పర్స్, డబ్బులు అప్పగింత



పాతపట్నం, జనవరి 31 ప్రభాతవార్త:
స్థానిక రవీంద్రభారతి స్కూల్ సమీపంలో శనివారం ఒడిశా రాష్ట్రం రాణిపేట గ్రామానికి చెందిన బోడు గణపతికి రోడ్డుపై 11,290 రూపాయలతో వున్న ఒక పర్సు దొరికింది. ఆ పర్సును పాతపట్నం పోలీస్‌స్టేషన్‌కి ఆయన అప్పగించగా పాతపట్నం ఎస్ఐ కె.మధుసూదనరావు పర్సులోని డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా అడ్రస్ కనుక్కొని సదరు పర్సు పోగొట్టుకున్న పాతపట్నం మండలంలోని కొరసవాడ గ్రామం పెద్దవీధికి చెందిన గొలుకొండ సతీష్‌గా గుర్తించి సమాచారం అందించారు. సిఐ ఎన్.సన్యాసినాయుడు సమక్షంలో పర్సును, డబ్బులను సతీష్‌కు అందజేశారు. డబ్బులతో కూడిన పర్స్‌ను నిజాయితీగా పోలీసులకు అప్పగించిన గణపతికి అభినందనలు వారు తెలియజేశారు.

## ఆంధ్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ పాలనలోనే సాధ్యం -ఎంపీ, ఎమ్మెల్యే కలిశెట్టి, ఎన్ఇఆర్



రణస్థలం, జనవరి 31 ప్రభాతవార్త
కూటమి ప్రభుత్వ పాలనలోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోని కృష్ణాపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకంలో భాగంగా వారు లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, అటువంటి పరిస్థితులను కూటమి ప్రభుత్వం చక్క దిద్దుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా కృషి చేస్తామన్నారు. తొలుత ఎంపీ, ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పిషిణి జగన్నాథంనాయుడు, పిన్నింటి వెంకట భానోజీనాయుడు, ముల్లు కృష్ణ, మహంతి ప్రసాదరావు, గొర్లె అప్పలనాయుడు, నడుపూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాలువ సమస్యలు గూర్చి కలెక్టర్ దృష్టికి వినతి

మెళియాపుట్టి, జనవరి 31 ప్రభాతవార్త
మెళియాపుట్టి మండల కేంద్రంలో ముస్లిం వీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నుండి ఎన్.ఎం మెయిన్ రోడ్డు వరకు కాలువ నిర్మాణం గూర్చి, ఎన్.ఎం మెయిన్ రోడ్డు ప్రక్కన గల ఎస్టీ వీధి నుండి రెడ్డి బజారు వరకు కాలువ నిర్మాణం గూర్చి,పొందర వీధి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణ నుండి వీధి చివర వరకు కాలువ నిర్మాణం గూర్చి, స్థానిక మర్రి పోలేరమ్మ కాలనీలో అన్ని వీధుల్లో కాలువలు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు దృష్ట్యా అన్ని వీధుల్లో కాలువల నిర్మాణం గూర్చి. స్థానిక రాజా వీధి (కొండి వీధి), బందార్లమ్మ వీధుల్లో కాలువల నిర్మాణం గూర్చి. గ్రంథాలయం వీధి, పంచాయతీ కార్యాలయం వీధిలో పూర్తిస్థాయి కాలువల నిర్మాణం గూర్చి. ఎన్.ఎం.మెయిన్ రోడ్ నుండి రాజా వీధి వరకు కాలువ నిర్మాణం గూర్చి పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ద్వారా జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అనపాన రాజశేఖర్ రెడ్డి అందజేశారు. సమస్యలను కలెక్టర్ పూర్తి స్థాయిలో పరిశీలన చేసి, పరిష్కరించేందుకు గాను కృషి చేస్తారని తెలియజేశారు.

## బొద్దూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ



సంతకవిటి, జనవరి 31 ప్రభాతవార్త
మండలం బొద్దూరు గ్రామంలో శనివారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లను అందజేశిన బొద్దూరు ఎంపిటిసి రాజాం నియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు వల్లూరు గణేష్. ఈ సందర్భంగా వల్లూరు గణేష్ మాట్లాడుతూ 1వ తేదీ ఆదివారం కావడంతో పింఛన్‌దారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా 31వ తేదీనే ముందస్తుగా పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పేదలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు వారి జీవితాల్లో నిజమైన భరోసాగా నిలుస్తున్నాయన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. పేదల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వల్లూరు బాబురావు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## పాడి రైతు పాపయ్యకు రూ.23వేల చెక్కు అందజేత



కంచిలి, జనవరి 31 ప్రభాతవార్త:
కంచిలి మండలం పెద్ద శ్రీరాంపురం గ్రామపంచాయతీ విశాఖ డైరీ పాడి రైతు తాండ్లి పాపయ్య ఆవు మృతి చెందగా విశాఖ డైరీ ద్వారా 23 వేల రూపాయల చెక్కు కంచిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిన రామారావు మరియు డైరీ డాక్టర్ పవన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## ఉన్నత శిఖరాలలో జెఎంజె విద్యార్థులు : జిల్లా జడ్జి కోడూరు కిషోర్ బాబు



కంచిలి, జనవరి 31 ప్రభాతవార్త
కంచిలిలో ఉన్న జెఎంజె ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు బాగా రాణించి ఉన్నత శిఖరాలలో నిలిచారని సోంపేట 6వ జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోడూరు కిషోర్ బాబు అన్నారు. గురువారం స్థానిక జెఎంజే ఉన్నత పాఠశాలలో డాక్టర్ మేరీ గ్లోరీ స్మారక దినోత్సవం సందర్భంగా 37వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుకున్న ప్రస్తుతం డాక్టర్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి ఘనంగా సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ఇంగ్లీష్ విద్య కోసం సుదూర ప్రాంతాలకు తల్లిదండ్రులు తమ పిల్లలను పంపేవారని, జెఎంజె పాఠశాల ప్రారంభమైన తర్వాత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, సైంటిస్టులుగా కూడా ఎంతో ఉన్నత స్థానంలో నిలిచారని అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఆవరణలో విద్యార్థులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు విద్యార్థులు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, తల్లితండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చినబగ్గలోఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ



సీతంపేట, జనవరి 31 ప్రభాతవార్త
సీతంపేట మండలం మర్రిపాడు, పుతికవలస, చినబగ్గ పంచాయతీలలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒకటో తేదీకి ముందుగానే పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, ఏఎన్ఎం సవర కమల. ఏఎంసి డైరెక్టర్స్ సవర మంగయ్య,మూర మోహనరావు,రామకృష్ణ సుధాకర్, కృష్ణారావు, రంగనాధం, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డుపై కూటమి ప్రభుత్వం చేస్తున్న నీచ రాజకీయాలు తగవు

### వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్



ఆమదాలవలస, జనవరి 31,(ప్రభాతవార్త)
తిరుమల తిరుపతి పవిత్రమైన లడ్డుపై కూటమి ప్రభుత్వం నీచ రాజకీయాలు చేయడం తగదని వైసిపి ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ ఆరోపించారు. ఆమదాలవలస పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న నీచ రాజకీయాలకు కూటమి నాయకులకు తగిన బుద్ధిని ప్రసాదించాలని శనివారం కొబ్బరికాయలు కొట్టి, స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు అనేది కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి, సంప్రదాయానికి, ఆధ్యాత్మిక పవిత్రతకు ప్రతీక. అలాంటి పవిత్ర అంశాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం కూటమి ప్రభుత్వ నీచ మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. తిరుపతి లడ్డు విషయంలో ప్రజల్లో అనవసరమైన అనుమానాలు సృష్టిస్తూ, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా కూటమి ప్రభుత్వం కావాలని తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే ఈ నీచ రాజకీయాలు మానేసి, ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాలని, తిరుమల లడ్డు వంటి పవిత్ర అంశాలను రాజకీయాలకు అతీతంగా ఉంచాలని చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. లేకపోతే ఆ దేవదేవుడే ప్రజల ద్వారా తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బెండి గోవిందరావు,బొడ్డేపల్లి రమేష్ కుమార్, దుంపల శ్యామలరావు, గురుగుబెల్లి శ్రీనివాసరావు, ఎన్ని రామచంద్రరావు, కూటికుప్పల సన్యాసిరావు, గురుగుబెల్లి అప్పలనాయుడు, వైకాపా నియోజకవర్గ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తే కేసులు



సీతంపేట, జనవరి 31 ప్రభాతవార్త :
బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ వై.అమ్మన్నరావు శనివారం తెలిపారు. ఇటీవల బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించి ముగ్గురు పట్టుపడ్డారని వీరిపై కేసు నమోదు చేసి పాలకొండ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.500 ఫైన్ విధించడం జరిగిందని తెలిపారు. దీని దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించి వాహనాలు నడిపిన బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగిన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## కండ్ర మత్స్యకార సంఘ అధ్యక్షునిగా కమలలోచన



కవిటి, జనవరి 31 (ప్రభాతవార్త)
దళిత కండ్ర మత్స్యకార సంఘ అధ్యక్షునిగా కవిటి గ్రామానికి చెందిన కమలలోచన బెహరా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ మేరకు శనివారం కవిటి మండల కేంద్రంలో కులస్తుల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షునిగా కమలలోచన, ఉపాధ్యక్షులుగా కారుణ్య ధర్మారావు, కార్యదర్శిగా అనంత అన్నురావు, సహకారదర్శిగా దేవరాజు బెహరా, కోశాధికారిగా కారుణ్య చంద్రనాథ్ బెహరా, కార్యవర్గ సభ్యులుగా గయా రామచంద్ర బెహరా, మండల మోహన బెహరా, నళిని కుమార్ బెహరా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కమలలోచన బెహరా మాట్లాడుతూ దళిత మత్స్యకారుల సమస్యలకు వాటి పరిష్కారానికి ఎల్లవేళలా మా కార్యవర్గం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఒరిస్సా ఆంధ్రకు చెందిన పలువురు దళిత కండ్ర కుల పెద్దలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సమన్వయ అధికారి యశోద లక్ష్మీ



పాతపట్నం, జనవరి 31 ప్రభాతవార్త:
పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ఇప్పటినుంచే ప్రణాళికలు తయారు చేసుకోవాలని, విద్యార్థులపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలని సాంఘిక సంక్షేమ గురుకులాల జిల్లా సమన్వయ అధికారి వై.యశోద లక్ష్మీ అన్నారు. మండలంలోని ప్రహరాజపాలెంలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను శనివారం సందర్శించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని విద్యార్థులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చూడాలన్నారు. 10వ తరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులందరూ ఇప్పటినుంచే ప్రణాళికలు వేసుకోవాలని, 100 డేస్ యాక్షన్ ప్లాన్ అనుగుణంగా చదువుకుంటే 100 శాతం ఉత్తీర్ణత సాధించవచ్చు అని ఆమె సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని, డార్మెటరీని, మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.పద్మావతి మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూ మహాసభలకు తరలి రండి



సంతబొమ్మాళి, జనవరి 31 ప్రభాతవార్త
ఫిబ్రవరి నెలలో జరగనున్న విశ్వ హిందూ పరిషత్ మహా సభలకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఆనందరావు పిలుపునిచ్చారు. మండలంలోని మలగాం పంచాయతీ కారిపేట గ్రామంలో శ్రీ కృష్ణ మందిరం ప్రాంగణంలో కొమర అప్పయ్య బాబు అధ్యక్షతన విశ్వహిందూ పరిషత్ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఆనందరావు, కోశాధికారి సురాప్పడు, అలాగే జిల్లా సహాయ కార్యదర్శి భాడాన శేఖర్, మండల అధ్యక్షులు రట్టి పెరుమాళ్ళు మండల కార్యదర్శి గణపతి స్వామి సత్సంగ అధ్యక్షులు లక్ష్మీనారాయణ అధ్యక్షులు కార్యక్రమం జరిగింది ఫిబ్రవరిలో జరగనున్న హిందూ సమ్మేళన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఫిబ్రవరిలో ఎనిమిదో తారీఖున కార్యక్రమం జరుగుతుంది. ప్రతి గ్రామం నుంచి ప్రతి పంచాయతీ నుంచి సమావేశానికి కార్యక్రమానికి రావాలని జిల్లా అధ్యక్షులు మాట్లాడారు. సనాతన ధర్మంలో మనమందరం కూడా అన్యమతాలకు వెళ్లకుండా మన ధర్మంలోనే ఉంటూ మన యొక్క సాంప్రదాయాలు ముందుకు తీసుకువెళ్లాలని మన సాంప్రదాయలు చూసి యావత్ ప్రపంచమే మన భారత్ వైపు చూస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేట నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తా

- రాష్ట్ర హోం విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత
- రూ 5.25 కోట్లతో పేట పట్టణ ప్రధాన రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన

పాయకరావుపేట, జనవరి 31, ప్రభాతవార్త




జిల్లాలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని రాష్ట్ర హోం విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత భరోసా ఇచ్చారు. నియోజకవర్గ ముఖ ద్వారం పాయకరావుపేట పట్టణంలో వీఎంఆర్డీఏ రూ 5.25 కోట్లతో చేపట్టిన పట్టణ ప్రధాన రహదారి విస్తరణ పనులకు శనివారం ఆమె వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ సహా ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులతో కలిసి ఇక్కడి గౌతమి థియేటర్ జంక్షన్ వ ద్దశంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఇక్కడికి విచ్చేసిన హోం మంత్రి అనిత, వీఎమ్ఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ కు రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ విలియం కేరి ఆధ్వర్యంలో కూటమి పార్టీల శ్రేణులు సహా పట్టణవాసులు గజమాలతో ఘన స్వాగతం పలికారు.దీనికి ముందు హోంమంత్రి అనిత వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ సార్ పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని శెట్టి బలిజపేట ప్రాంతంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ పింఛన్లను పంపిణీ చేశారు.ఇందులో భాగంగా ఆమె పట్టణవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శంకుస్థాపన కార్యక్రమం అనంతరం గౌతమ్ థియేటర్ కూడలి వద్ద జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట ప్రధాన రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది పాయకరావుపేట చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమమని పేర్కొన్నారు. మంచి పనులు చేసినప్పుడు కొన్ని ఇబ్బందులు సహజమని,వాటన్నింటినీ ఎదుర్కొన్నామని గతాన్ని గుర్తు చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల తరపున వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. చిన్న వయసులోనే ప్రణవ్ గోపాల్ ఎంతో కష్టపడి ఎదిగారని ప్రశంసించారు. వచ్చే నెల 5వ తేదీన చాగంటి కోటేశ్వరరావు ఉపమాక ఆలయాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు. అభివృద్ధిని అడ్డుకుంటే రాజకీయంగా తగిన విధంగా ఎదుర్కుంటామని అన్నారు. తిరుపతి ప్రసాదం విషయంలో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, ప్రజలు దీనిపై గమనించాలని అన్నారు.సనాతన ధర్మంపై వైసీపీకి నమ్మకం ఉందా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ గెద్దం బుజ్జి, ఆ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్,రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు,టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్,రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు, పిఏసిఎస్ చైర్మన్లు చిక్కాల శ్రీనివాసరావు, దేవవరపు రాజబాబు, కొప్పిశెట్టి బుజ్జి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గూటూరి శ్రీనివాసరావు, ఆ పార్టీ నాయకులు మజ్జూరి నారాయణరావు, గొర్లె రాజబాబు, చింతకాయల రాంప్రసాదరావు జూ రెడ్డి ప్రసాదరావు,బొంది కాశీ విశ్వనాథం, దేవరపు ఆనంద్, బిజెపి నాయకులు శ్రీరంగం రమేష్ సహ కూటమి పార్టీల నాయకులు సహ కూటమి పార్టీల నాయకులు వీఎమ్ఆర్డీఏ చీఫ్ ఇంజనీర్లు వినయ్ కుమార్, భవాని శంకర్ సహ ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న లాలం భరత్

రాంబిల్లి, జనవరి 31, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం కొండవారిపాలెం, రజాల గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను టిడిపి మండల అధ్యక్షుడు లాలం భరత్ చేతుల మీదుగా 15 మంది దివ్యాంగులకు రూ 6వేలు చొప్పున పంపిణీ చేశారు, సీనియర్ నాయకులు దివంగత లాలం భాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 1500 రూపాయలు పెన్షన్ రాని వృద్ధులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఎరిపిల్లి చిట్టిబాబు, మండల ఉపాధ్యక్షులు సూరడ అప్పలరాజు, కూటమినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని గునుపూడి గ్రామపంచాయతీ పరిధిలో జనవరి నెలకు గాను మంజూరైన పింఛన్లను ఆ గ్రామ సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) చేతుల మీదుగా అందజేశారు. వీఆర్వో రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి చిరంజీవి ల ఆధ్వర్యంలో సకాలంలో పింఛన్లను అందజేశారు ,జి ,శ్రీను, వార్డు సభ్యులు ఏ .పద్మావతి, కాంతమ్మ తదితరులు ఉన్నారు.

## భద్రతా అవగాహన శిబిరానికి విశేష స్పందన.!

నక్కపల్లి, ప్రభాతవార్త



జాతీయ రోడ్డు భద్రత 37వ వారోత్స వాల్లో భాగంగా మండలంలోని కాగిత వేంపాడు టోల్ ప్లాజా ఆధ్వర్యంలో భద్రత అవగాహన శిబిరాన్ని స్థానిక నక్కపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రతకు సంబంధించి అవగాహన వీడియోలు, పి పి టి లను ప్రదర్శించాము భద్రతా మార్గదర్శకాలు ట్రాఫిక్ నియమాలను పూర్తిస్థాయిలో వివరించారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ రవి తో పాటు పలువురును అభినందించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ మేనేజర్ కిరణ్ కుమార్, టోల్ మేనేజర్ డి. ఎ. కృష్ణ, లక్ష్మణ్, సత్యనారాయణ, ప్రేమ్ కుమార్, అజిత్ కుమార్, సాయి కుమార్ లకు వేంపాడు టోల్ ప్లాజా జీరో పాయింట్ ఫోర్ వద్ద ఆర్ పి వి బృందంతో పాటు భద్రతా పాయింట్లు అందజేశారు.

## తాసిల్దార్ నరసింహమూర్తిని సత్కరించిన టిడిపి నాయకులు

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలో ఉత్తమ సేవలందించి పదవి విరమణ చేసిన తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తిని నక్కపల్లి పట్టణానికి చెందిన టిడిపి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేశారు ఆయన్ని సత్కరించిన వారిలో మీ గడ సత్యనారాయణమూర్తి ,కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ), పెద్దిరెడ్డి రమేష్ ,నున్న కాశి, విశ్వనాథ్, అల్లాడ తాతారావు, తదితరులు ఉన్నారు.

## పింఛన్లు పంపిణీలో ఎంపీడీవో "చైతన్య"

నక్కపల్లి, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక అందజేసిన ఫిబ్రవరి నెల పింఛన్ ఎంపీడీవో చైతన్య చేతుల మీదుగా మండలంలోని గుడిచర్ల గ్రామంలో శనివారం అంద జేశారు. ఆమెతోపాటు సర్పంచ్ అల్లు రమణ ,మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకట రమణ, జనసేన నాయకులు రత్నాజీ, పాల్గొనగా నక్కపల్లి లో టిడిపి నాయకులు కర్రి వెంకట సత్య నారాయణ, ఉద్దండపురంలో తుమ్మల రమణ, శ్యాము, తదితరుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

## తాసిల్దార్‌ను గజమాలతో సత్కరించిన వైకాపా రాష్ట్ర నేత "వీసం"

నక్కపల్లి, ప్రభాతవార్త



నక్కపల్లి మండల తాసిల్దార్ గా ఉత్తమ సేవలందించి పదవి విరమణ చేస్తున్న సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ గజమాలతో సత్కరిస్తూ కష్టకాలంలో మండలంలో ధైర్యంగా పనిచేసిన గొప్ప వ్యక్తిని ఇటువంటి వ్యక్తిని ఎప్పుడూ దేవుడు ఆశీర్వదించాలని సమాజం కూడా మరిచిపోదని రామకృష్ణ అన్నారు. ఆయన్ని సత్కరించిన వారిలో మండల పరిషత్తు ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా కార్యదర్శి సీరం నరసింహమూర్తి, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచులు తల్లా భార్గవ్, వెంకటేశ్వరరావు, సాదిరెడ్డి శ్రీను ,పళ్ళ చిన్నబ్బాయి, అల్లు వెంకటరమణ ,కర్రి శ్రీను, ఎంపీటీసీ గంట తిరుపతిరావు, మండల కోఆప్షన్ సభ్యులు లోడగల చంద్రరావు, మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, గొర్ల బాబురావు, విద్యార్థి విభాగం నియోజకవర్గ కన్వీనర్ ఎలమంచిలి చందు, గొడుగుల బంగార్రాజు, జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మన బాల తాతారావు తదితరులు ఉన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకాపా ప్రత్యేక పూజలు.!

(నక్కపల్లి, ప్రభాతవార్త)



తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేయడం పట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయిలో ఉప మాక వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోర్టులో నిజాలు తెలిసినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు శిరం నరసింహమూర్తి ,సీత బాబు రాజు తదితరులు అన్నారు. ముందుగా వైకాపా అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ శాసనసభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయ కంబాల జోగులు, రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ముందుగా స్వామి వారి కొబ్బరికాయలు కొట్టి మెట్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల అనుబంధ సంఘాల నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలగ ఈశ్వరరావు, చిక్కాల రామారావు వీసం నానాజీ, డి .బాబురావు ,గొర్ల బాబురావు, లోడగల చంద్రరావు, ఎలమంచిలి తాతబాబు, వీసం రాజు, యలమంచిలి చందు ,గొర్ల నరసింహమూర్తి, కొప్పిశెట్టి హరి, కొలనాటి బుజ్జి, గొర్ల గోవిందు, భార్గవ్ గంట తిరుపతిరావు ఎల్లేటి సత్యనారాయణ తో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## అవంతిలో రెండు రోజుల సినర్జీ 2కె26 విజయవంతం

మాకవరపాలెం జనవరి 31 ప్రభాతవార్త




సాంకేతిక అభివృద్ధికి, భాష అడ్డంకి కాదని అవంతి విద్యాసంస్థల చైర్మన్ మాజీ మంత్రి ముత్యంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజుల సాంకేతిక సదస్సు ముగింపు సభ జరిగింది. పద్మభూషణ్ అవార్డు గ్రహీత మాజీ రాజ్యసభ సభ్యులు ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైన సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. విద్యార్థులు సాంకేతిక అభివృద్ధిని చేసుకునేందుకు భాష అడ్డంకి కాదని, అభివృద్ధి చెందిన చాలా దేశాలు ఆంగ్లభాష లేకుండానే అద్భుతమైన సాంకేతికతను అభివృద్ధి చేస్తున్నాయన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ భారతదేశము విశ్వమానవ సోదర తత్వం కలిగిన దేశం, దేశ ప్రజలందరూ సోదర సమానులని అర్థం. ఇటువంటి దేశములో మనం పుట్టినందుకు ప్రతి ఒక్కరు గర్వపడాలన్నారు. ఆంగ్ల భాష నేర్చుకోవడం ముఖ్యమే కానీ మాతృమూర్తి లాంటి భాష తెలుగు అన్న విషయం మరచిపోరాదన్నారు. ఆంగ్లభాష పైఉన్న మోజుతో మాతృభాషను మరుగున పడవే వద్దని సూచించారు. సందర్భంగా ముఖ్య అతిథి లక్ష్మీప్రసాద్ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవిత సాఫల్యంపై రచించిన పుస్తకాన్ని అవంతి కళాశాలకు బహుకరించారు. కార్యక్రమంలో అవంతి జనరల్ సెక్రటరీ డాక్టర్: ప్రియాంక మాట్లాడుతూ ప్రస్తుతం మనం వాడుతున్న సాంకేతిక పరిజ్ఞానం ఇంగిర సృష్టి అని ఇంజనీరింగ్ విద్యకు మంచి భవిష్యత్తు అన్నారు. అవంతి కళాశాల ప్రిన్సిపాల్ సి. మోహన్ రావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఎన్ఐటి, ఐఐటి, ఆంధ్రయూనివర్సిటీలు జాతీయ అంతర్జాతీయ పారిశ్రామిక సంస్థలలో పనిచేస్తున్న నిష్ణాతులైన అధ్యాపకులు, వివిధ స్థాయిలలో నిర్వాహనాధికారులచే విద్యార్థులకు సాంకేతిక పై రెండు రోజులు కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రెండు రోజుల కార్యక్రమంలో వివిధ విభాగాలలో సాంకేతిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ముగింపు సదస్సుకు హాజరైన అతిథులకు చైర్మన్ శ్రీనివాసరావు చేతుల మీదుగా సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో ఇన్ఫోసిస్ విశాఖపట్నం) గ్రూప్ మేనేజర్ కొంచాడా కిషోర్, అముజూర్ టెక్నాలజీస్ డైరెక్టర్ సునీల్ కోడి, భార్క్ సైంటిస్ట్ (విశాఖపట్నం) పి.నారాయణరావు, జెడ్.ఎఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (హైదరాబాద్) హరీష్ దేవరకొండ తదితరులు సాంకేతిక సదస్సులో పాల్గొని విద్యార్థులకు పరిశోధనలు అందజేశారు.

## మాఘ పౌర్ణమి పర్వదినానికి విస్తృత స్థాయి ఏర్పాట్లు

రాంబిల్లి జనవరి 31 ప్రభాతవార్త

రాంబిల్లి మండలం వాడపాలెం తీరంలో మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం జరిగే వేడుకకు స్థానిక అధికారులు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు, ఈ సందర్భంగా స్థానిక సీఐ సిహెచ్. నర్సింగరావు మాట్లాడుతూ మాఘ పౌర్ణమి సందర్భంగా సముద్ర స్నానాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని, భక్తులు కూడా సముద్ర పుణ్యస్నానం చేసేటప్పుడు లోతుగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తమ భద్రతపై స్వయంగా శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు, సముద్ర పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్కు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు, భక్తులు పోలీసులు సూచించిన ట్రాఫిక్ నియమాలను మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించి సహకరించాలని కోరారు, ప్రజల సహకారంతో పౌర్ణమి వేడుకలు శాంతియుతంగా సురక్షితంగా నిర్వహించాలని పోలీసులు ఆకాంక్షించారు, ఈ సమీక్షలో స్థానిక పోలీసులు రెవెన్యూ సిబ్బంది మెరైన్ పోలీసులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పింఛన్ దారుల సేవలో ప్రభుత్వం

గొలుగొండ జనవరి 31, ప్రభాతవార్త

ఒక్కరోజు ముందుగానే సామాజిక పింఛన్ కంపెనీలో పేదలకు అండగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అనకాపల్లి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. మండలంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఉదయం నుండే ప్రారంభమై అన్ని గ్రామ పంచాయతీల్లో వేగవంతంగా పంపిణీ జరుగుతున్నట్లు ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తెలిపారు. మండలానికి ప్రస్తుతం పంపిణీ జరుగుతున్న పింఛన్లతోపాటు కొత్తగా 15 పింఛన్లు మంజూరు అయ్యాయని అన్నారు. 27 గ్రామపంచాయతీలో 90 శాతం పైగా కంపెనీ పూర్తయిందని మిగిలినవి సోమవారం పంపిణీ చేస్తామని అన్నారు. ఏ పి ఎం కరుణానిధి,సర్పంచ్ కొసిపల్లి అప్పారావు, మాజీ సర్పంచ్ పారుపల్లి నాగేశ్వరావు సిబ్బంది పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరుల అనుపు ఉత్సవం

గొలుగొండ జనవరి 31, ప్రభాతవార్త

రావణా పల్లి గ్రామపంచాయతీలో శ్రీ శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊరేగింపు అనుపోత్స వం కార్యక్రమంలో గ్రామ పెద్దలు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని గౌరిపరమేశ్వరులను ఎంతో ఘనంగా ఊరేగింపు తో అణుపు ఉత్స వం ఘనంగా నిర్వహించారు. చిడతలు కోలాటం, బ్యాండు మరియు హెల్పర్ డిజె ల తో, మందుగుండు సామాగ్రి తో అమ్మవారిని ఊరంతా ఊరేగింపు చేసి రావనపల్లి రిజర్వాయర్ లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు కొల్లు సత్యనారాయణ, చోద్యం మాజీ పి ఏ సీ ఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, కొల్లు రాము, కొల్లు బైరాగి, కొల్లు గంగునాయుడు, మడగాల పైడియ్య, కొల్లు రామునాయుడు, కొల్లు లొవరాజు, కొల్లు చినబ్బాయి, పి ఏరకయ్య, కొల్లు రాజునాయుడు, కొల్లు చిన తాతలు,, బైరాగి,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## పేట పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం: వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

పాయకరావుపేట, జనవరి 31, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో పారిశ్రామికంగా ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకు న్నపాయకరావుపేట పట్టణ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు విశాఖ మెట్రోపాలిటన్ ప్రాంతీయ అభివృద్ధి సంస్థ (వీఎమ్ఆర్డీఏ) చైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు.వీఎమ్ఆర్డీఏ 5.25 కోట్ల రూపాయలతో చేపట్టిన పట్టణంలో ప్రధాన రహదారి విస్తరణ పనులకు శనివారం ఆయన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సహా ఎన్డీఏ కూటమి పార్టీ శ్రేణులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఇక్కడ జరిగిన కార్యక్రమంలో వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ నియోజవర్గ ముఖద్వారం పాయకరావుపేటలో కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఇందులో పాల్గొన్న తేజ భరత్ తన ప్రసంగంలో ఈఎమ్ఆర్డీఏ పరిధిలో గల మూడు జిల్లాల్లోని 18 అసెంబ్లీ నియోజకవర్గాలలో చేపడుతున్న రహదారుల అభివృద్ధి తదితర పథకాల అమలు తీరు తెన్నుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో వీఎమ్ఆర్డీఏ చీఫ్ ఇంజనీర్లు వినయ్ కుమార్, భవాని శంకర్ సహ ప్రభుత్వ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఉపమాక వెంకన్న ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి "అనిత"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నైతిక విలువలు), ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు ఉపమాక వెంకన్న ఆలయాన్ని దర్శించి ప్రవచనం అందించనున్న నేపథ్యంలో ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లను రాష్ట్ర హోం మంత్రి అనిత పరిశీలించారు. ప్రవచన కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరు కానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.వేదిక, తాగునీరు, వైద్య సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని మంత్రి అనిత దిశానిర్దేశం చేశారు. ఆమెతోపాటు పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ దేవస్థానం చైర్మన్ కొండబాబు, పిఏసిఎస్ అధ్యక్షులు బుజ్జి, టిడిపి నాయకులు గింజల లక్ష్మణరావు, కె, నూకరాజు, వైబోయిన వెంకటరమణ, తోలేటి శ్రీను, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం, గింజల శ్రీను, కొప్పిశెట్టి జగదీష్, తదితరులు ఉన్నారు.

## బిజెపి కార్యకర్త నుండి స్టేట్ మైనారిటీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా - పార్టీకి రుణపడి ఉంటా రీమల చంద్రరావు

కొయ్యూరు, జనవరి 31, ప్రభాతవార్త

మండల కార్యకర్త నుండి అంచెలంచెలుగా ఎదిగి స్టేట్ మైనారిటీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్గా మండలవాసి రీమల చంద్రరావు ఎన్నికయ్యారు. 2014 నుండి భారతీయ జనతా పార్టీ లో చేరిన రీమల చంద్రరావు కు పార్టీ గుర్తించి మండల ఉపాధ్యక్షులుగా పనిచేసి పార్టీలో చేరినప్పటి నుండి రోజురోజుకు పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన చంద్రరావుకు తనకంటూ ఒక గుర్తింపు తేవాలనే ఉద్దేశంతో స్టేట్ మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను విజయవాడ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీమైనార్టీ మోర్చా స్టేట్ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా సాహిద్ భాష ఈయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రరావు మాట్లాడుతూపార్టీకి అన్నివేళలా బలోపేతానికి కృషి చేస్తానని పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చుతానని ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## జీడీసీ మరిపాలెంలో గృహ హింసపై అవగాహన వర్క్‌షాప్

కొయ్యూరు జనవరి 31 ప్రభాతవార్త

ప్రధానమంత్రి ఉషా జీఐఈఐ పథకం నిధులతో గృహ హింసను అవగాహన చేసుకోవడం మరియు పరిష్కరించడం అనే అంశంపై శుక్రవారం మర్రిపాలెం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ లో అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాడేరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ వర్క్‌షాప్‌కు పాడేరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. వి. చిట్టి అబ్బాయి అధ్యక్షత వహించారు. కార్యక్రమ కన్వీనర్‌గా మర్రిపాలెం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ప్రిన్సిపాల్ డా. కె. సుధ వ్యవహరించారు. ఈ సందర్భంగా డా. కె. సుధ మాట్లాడుతూ సమాజంలో గృహ హింసను అర్థం చేసుకోవడం, దాన్ని ఎదుర్కోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. గృహ హింసను ఎలా గుర్తించాలి, దాన్ని ఎలా ఎదుర్కోవాలి, సమస్యలకు పరిష్కార మార్గాలు ఏమిటి, స్వీయ నియంత్రణ మరియు చట్టపరమైన అవగాహన ఎలా ఉపయోగపడుతాయో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా మిస్ సింధురి (కార్పొరేట్ ట్రైనర్( కమ్యూనికేషన్ స్కిల్స్ సాఫ్ట్ స్కిల్స్) పాల్గొని, గృహ హింసకు సంబంధించిన అంశాలను వివిధ కార్యకలాపాలు, ఉదాహరణలు, హృదయాన్ని తాకే కథల ద్వారా సులభంగా వివరించారు. విద్యార్థుల్లో ధైర్యం, ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రేరణాత్మకంగా మాట్లాడారు. ఈ వర్క్‌షాప్‌కు కోఆర్డినేటర్‌లుగా ఆంగ్ల విభాగ అధ్యాపకురాలు డా. జి. మేరీ పుష్ప మరియు చరిత్ర విభాగ అధ్యాపకురాలు భువనేశ్వరి దేవి వ్యవహరించారు. వారి సహకారంతో కార్యక్రమం సజావుగా సాగింది. ఈ వర్క్‌షాప్‌ను క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ సంస్థ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, గృహ హింసపై అవగాహన పెంచుకొని, తమను తాము రక్షించుకునే మార్గాలను తెలుసుకున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఎంపీడీవో

కొయ్యూరు, జనవరి 31, ప్రభాతవార్త

మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో శనివారం మండలంలోని ఆర్. కొత్తూరు గ్రామంలో పింఛన్దారులకు పింఛన్ పంపిణీ చేసిన ఎంపీడీవో జీడీవి ప్రసాదరావు గ్రామస్తులకు ప్రభుత్వం ద్వారా వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూడా నూకరాజు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లోదొడ్డి ఆశ్రమ పాఠశాల తనిఖీ.. విద్యార్థులకు వైద్య పరీక్షలు

రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త

లోదొడ్డి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను జడ్డంగి పి. హెచ్. సి వైద్యాధికారిణి డా. పావని శనివారం తనిఖీ చేశారు. గిరిజన విద్యార్థులకు హెచ్. బి. పరీక్షలను నిర్వహించారు. హెచ్. బి తక్కువగా ఉన్న ఐదుగురు విద్యార్థులకు పోషకాహార శ్రద్ధ తీసుకోవాలని హెచ్. యం.సత్యనారాయణకు డా. పావని సూచించారు. స్టోర్ రూమ్, వంటశాలను పరిశీలించారు. వృధా నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో డా. పావని, హెచ్. యం కాకర సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ కంచెం శ్యామ్యూల్, ఉపాధ్యాయులు సుధారాణి, ప్రేమసాయి, యం. ఎల్ హెచ్. పి. భవాని, ఏ. ఎన్. యం కొండమ్మ, ఆశ వర్కర్స్ ఏసమ్మ, మల్లేశ్వరి, వెంకటలక్ష్మి, అక్కయ్యమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సీఎం హోదాలో ఉన్న వ్యక్తి నిరాధార ఆరోపణలు సరికాదు

పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ

పాడేరు,జనవరి31, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి చంద్రబాబు నాయుడు నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్రఅధ్యక్షులు,పాడేరు మాజీ శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే ఆనాటి లడ్డూ తయారీకి సంబంధించిన అన్ని అనుమతులు ఇచ్చి దానిని వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేశారని ఇప్పుడు సుప్రీంకోర్టు నియమించిన ప్రత్యేక బృందం (సిట్) లో అవన్నీ అబద్ధమని తేటతెల్లమైందన్నారు. పాడేరు తలారిసింగి నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం భాగ్యలక్ష్మి మాట్లాడారు.పవిత్ర తిరుమల లడ్డు తయారీ విషయంలో కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ చేసిన నిరాధార ఆరోపణలపై ప్రజలందరికీ వాస్తవాలు తెలియాలన్న ఉద్దేశంతోనే ఈ పత్రిక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆమె స్పష్టం చేశారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఉన్నారు.కాబట్టే అబద్ధం ఓడింది.. నిజం గెలిచిందనీ భాగ్యలక్ష్మి ఆన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి తిరుపతి లడ్డూ కల్తీ అయిందని జంతు కొవ్వుతో తయారు చేశారని వైసీపీ ప్రభుత్వం అపచారం చేసిందని తప్పుడు ప్రచారం చేశారన్నారు. సిట్ స్వయంగా లడ్డూలో కల్తీ జరగలేదని చెప్పినా సరే ఈరోజుకి కల్తీ జరిగిందని కూటమి నేతలు ప్రభుత్వం ప్రచారం చేస్తుందన్నారు. ఇది క్షమించరాని నేరమని అన్నారు. నెయ్యి సరఫరాలో టెక్నికల్ గా అన్ని పరీక్షలు చేసి అన్ని అనుమతులు ఇచ్చింది అప్పటి చంద్రబాబు ప్రభుత్వమేనన్నారు. వారి ప్రభుత్వంలో అనుమతులు ఇచ్చి వేరే వారిపై నిందలు మోపడం ఎంతవరకు సరైన విధానం అని ప్రశ్నించారు. ఆ డబ్బులు ఏం చేశారు? అత్యధిక ఆదాయం వచ్చి వెంకటేశ్వర స్వామి డబ్బులు రూ. 1330 కోట్లు ఓ ప్రైవేటు బ్యాంకు లో డిపాజిట్ చేశారని ఆ డిపాజిట్ రూపంలో వచ్చినటువంటి వడ్డీని ఏం చేశారన్నది చంద్రబాబు ఇప్పటివరకు చెప్పకపోవడం దుర్మార్గం ఆమె అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ డబ్బులు అన్నిటినితీసి నేషనల్ బ్యాంకులో డిపాజిట్ చేశామన్నారు. ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలన్నీ నిరాధార మైనవని నెయ్యిలో కల్తీ ఏది జరగలేదని అంతా నిబంధనలకు అనుగుణంగానే లడ్డు తయారైంది అని సిట్ చెప్పిన ఇంకా తప్పుడు ప్రచారం చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి ప్రపంచంలో ఎక్కడైనా ఉంటారని ఆమె ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం డ్రామాలు ఆడడం చంద్రబాబు నాయుడకు మించిన వారు ఎవరూ లేరని మంచిని తన ఖాతాలోనూ చెడుని పక్కవారి మీద నెట్టేయడం ఆయనకి ఎప్పుడు అలవాటేనన్నారు. ఆయన రాజకీయ ప్రయోజనాల కోసం కలియుగ దైవాన్ని కూడా వాడుకున్నారని ఈ పాపం ఎక్కడికి పోదని కచ్చితంగా కర్మ సిద్ధాంతం ప్రకారం అనుభవించాల్సిందేనన్నారు. చంద్రబాబుకు, టీటీడీ ఈవోగా పనిచేసిన శ్యామలరావుకు ఆ వెంకటేశ్వర స్వామి మంచి బుద్ధిని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ అన్నారు.

## ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ..

ఎటపాక : జనవరి 31 ( ప్రభాత వార్త ):

మండల పరిధిలోని చెన్నంపేట రాజుపేట గ్రామాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి సూచనల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఫిబ్రవరి ఒకటి వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛన్లు మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతినెల ఒకటో తారీకుని పెన్షన్లు ఇచ్చి అవ్వ తాతలను పెద్ద కొడుకుల మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి రాంబాబు,పసుపులేటి రాధాకృష్ణ, పసుపులేటి చలపతి సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు

## 2027 పుష్కరాల నిర్వహణపై పిఓ సమీక్ష సమావేశం

చింతూరు జనవరి 31 ప్రభాతవార్త

2027 పుష్కరాలను ప్రతిష్టాత్మక నిర్వహించటానికి ఏపీ ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లకు శ్రీకారం చుడుతుంది. అందులో భాగంగా 2027 పుష్కరాలపై చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ శనివారం సాయంత్రం వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పుష్కర ఘాట్‌ల మరమ్మతులు, కొత్త పుష్కర ఘాట్‌ల నిర్మాణం, ప్రధాన రహదారుల మరమ్మతులు, ఆలయాల అభివృద్ధి పనులు, భక్తుల సౌకర్యార్థం కొత్త టాయిలెట్ల నిర్మాణం తదితర అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ పనులన్నింటికీ సంబంధించి శాఖల వారీగా అంచనా నివేదికలు సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏఎస్పీ బి. హేమంత్,, ఈఈ (టీడబ్ల్యూ) మురళి , డీఈఈ (పీఆర్), చింతూరు డివిజన్ తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల సర్వేయర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అంబటి రాంబాబు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

- రంపచోడవరం ఎమ్మెల్యే

రాజవొమ్మంగి, జనవరి 31, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నోటికి వచ్చినట్లు మాట్లాడిన వైస్సార్సీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు భేషరతుగా క్షమాపణ చెప్పాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి భాస్కర్ డిమాండ్ చేశారు. సభ్యసమాజంలో ఇలాంటి మాటలు వల్ల లా అండ్ ఆర్డర్ సమస్యలు ఏర్పడతాయని అన్నారు. మీ వైసీపీ అరాచకత్వంలో అన్ని వ్యవస్థలు నాశనం చేశారన్నారు.